# హారతి ఎలా ఇవ్వవలెను ?

## ఉపోద్ఘాతము

'హారతి' అనగా ఉపాసకుని హృదయములో భక్తి అనే దీపమును ప్రకాశింప చేసి, భగవద్కృప మరియు ఆశీర్వాదమును పొందే ఒక సహజ సుందరమైన సాధన. సంతమహనీయుల సంకల్పశక్తి నుండి సిద్ధమైన హారతులను పాడడము వలన ఉద్ధేశ్యము నిస్సంశ యంగా నెరవేరును. అయితే హారతిని హృదయముతో అనగా ఆర్ద్రతతో పాటు, అధ్యాత్మదృష్టి నుండి యోగ్య మైన పద్ధతిలో పాడినప్పుడు మాత్రమే సాధ్యమౌతుంది.

ఏదైనా ఒక విషయము మన నుండి ఆర్ద్రతతో, అంతఃకరణతో అవుతుందో అప్పుడే దాని మహత్వము మన మనస్సుపై ప్రతిబింబిస్తుంది. ఆ విషయము వెనుకటి శాస్త్రము, సిద్ధాంతములు తెలిసినచో దాని మహత్వము త్వరగా బోధపడుతుంది. ఈ ఉద్ధేశ్య ముతోనే ఈ లఘు గ్రంథములో హారతి యొక్క అధ్యాత్మశాస్త్రమును ఇవ్వబడినది. దేవునికి హారతి చేయునపుడు హారతి దేవుని

అనాహత చక్రము నుండి ఆజ్ఞాచక్రము వరకు త్రిప్పవలెను. హారతి సమయంలో చప్పట్లు చాలా మెల్లగా కొట్టవలెను, హారతి తరువాత ప్రదక్షిణ చేయవలెను మొదలగు అనేక విషయములు చాలా మందికి తెలియనందున వారి నుండి తప్పులు జరుగుతుంటాయి.

ఈ లఘుగ్రంథం వలన అధ్యాత్మశాస్త్ర దృష్టితో హారతిని చక్కగా ఎలా చేయవలెనో తెలియును. ప్రతి ఒక్కరు హారతిని ఆర్ద్రతతో మరియు అధ్యాత్మ దృష్టితో యోగ్యముగా చేయుటకు ప్రయత్నిస్తే సమిష్టి భావము పెరిగి దైవతత్వము ఎక్కువ ప్రమాణములో కార్యగతమై అందరికి దాని లాభం కలుగును. అలాగే వాతావరణం కూడా సాత్వికమగును. ఈ లఘు గ్రంథములో ఇచ్చిన శాస్త్ర ప్రకారముగా హారతి చేసి ప్రతి ఒక్కరికి భావజాగృతి కలుగవలెనని శ్రీ గురుచరణములకు ప్రార్థన.

**– సంకలనకర్త**

# అనుక్రమణిక


卐 ఉపోద్ఘాతము 6

卐 ఆధ్యాత్మిక పరిభాషలో ప్రత్యేకమైన విశ్లేషణ ! 8

---

1. హారతి మహత్యము 10

2. హారతిని ఉదయము, సాయంకాలము ఎందుకు చేయవలెను ?13

3. హారతిలో చేయు సంపూర్ణ విధి 15

4. హారతి ప్రారంభించుటకు ముందు శంఖనాదం ఎందుకు ? 20

   * హారతి పదముల ఉచ్చారణ ఎలా ఉండవలెను ? 29
   * హారతి త్రిప్పడము 39
   * హారతిని గ్రహించే పద్ధతి 48
   * ప్రదక్షిణ చేయడము 50
   * మంత్రపుష్పాంజలిని అర్పించుట వెనుక శాస్త్రం 54
   * దేవతల పేరు గల జయఘోషం ఎందుకు చెయవలెను ? 56